

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం 13-1-2024 పేజీలు 6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం


# భరత్ అను నేను

## మండలంలోని క్యాడర్ తో వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్.



**అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలంలోని వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి, మెట్టపాలెం గ్రామాల్లో వైసీపీ క్యాడర్ తో అనకాపల్లి నూతన సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పరిచయ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాడర్ తో మాట్లాడుతూ పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఆలయాలకు వెళ్లే దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేంకుపాలెం సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపిటిసి రాపేటీ వెంకటేశ్వర రావు, సీతానగరం సర్పంచ్ సుంకర చంటి, సుంకర రవి కుమార్, తగరంపూడి సర్పంచ్ యాదగిరి అప్పారావు, వైస్ ఎంపిపి అయిత ఆనంద రాము, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వేస్టేషన్లో కలకలం..

## ప్లాట్‌పామ్ రూఫ్ టాప్ ఎక్కి యువకుడి హల్‌చల్...! పారిపోతుండగా పట్టుకుని ఆస్పత్రికి తరలించిన పోలీసులు మతి స్థిమితం లేని వ్యక్తిగా గుర్తింపు

**విశాఖపట్నం, జనవరి 12, మేజర్‌న్యూస్** :విశాఖపట్నం రైల్వేస్టేషన్లో శుక్రవారం కలకలం రేగింది. ప్లాట్‌పామ్ రూఫ్ టాప్ ఎక్కి ఒక యువకుడు హల్‌చల్ చేశాడు. ఈ విషయం తెలుసుకున్న ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు అతనిని కాపాడేందుకు ఉరుకు లు పరుగులు తీసి రంగంలోకి దిగారు. అయితే తనను పట్టుకుంటే ఆత్మహత్య చేసుకుం టానని బెదిరింపులకు దిగడంతో ఏం చేయాలో పాలు పోని పరిస్థితిలో పోలీసులు పడ్డారు. అప్పటికే నాలుగో నెంబర్ ప్లాట్‌ఫాంపై పూరీ- తిరుపతి రై లు ఉంది. ఆ యువకుడి చేష్టలకు రైల్వే పోలీ సులు కంగారు పడ్డారు. మొదట విద్యుత్ సరఫరాను నిలిపేసిన పోలీసులు యువకుడిని కిందకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే దగ్గరకు వెళ్లేలోపే ప్లాట్‌ఫామ్‌పై ఉన్న పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలుపైకి దూకాడు. అతని మిగతా 2లో

# ల్యాండ్ టైటలింగ్ చట్టం గురించి ఆందోళన వద్దు

**➔ ప్రభుత్వ ఆక్రమిత భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఒక చారిత్రాత్మక నిర్ణయం➔రెవెన్యూ శాఖలో విప్లవాత్మక మార్పులు-రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు ➔జీవో 301 , 388 పట్టాదారులకు టైటిల్ డీడ్స్ అందజేత.**

**➔ఉక్కు, ఫార్మాసిటీ భూ నిర్వాసితులకు ఇడ్ల పట్టాల పంపిణీ.**

**➔కార్యక్రమంలో టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి , జిల్లా కలెక్టర్ మల్లికార్జున**



**విశాఖపట్నం, జనవరి 12 , మేజర్‌న్యూస్ :**ప్రభుత్వ ఆక్రమిత భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ప్రజలకు భూమిపై సంపూర్ణ హక్కును ఈ ప్రభుత్వం కల్పించిందని రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. సొంత భూమి కలిగిన ప్రతి ఒక్కరూ దానిపై పూర్తి హక్కులు కలిగి ఉండాలని, దానికి ఈ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. శుక్రవారం ఉదయం గాజువాక నియోజకవర్గం బీసీ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆక్రమిత భూముల రిజిస్ట్రేషన్ పట్టాలు, ఉక్కు కర్మాగార నిర్వాసితులకు మరియు ఫార్మాసిటీ భూనిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తో కలిసి పాల్గొని పట్టాల పంపిణీ చేశారు."=ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అమలు చేసిన వివిధ పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని, గత ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. భూమి కలిగిన ప్రతి లబ్ధిదారుడు దానిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నప్పుడే అతనికి సమాజంలో మెరుగైన స్థితి ఉంటుందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని ఆక్రమించి దానిలో ఇండ్లను నిర్మించుకున్న ప్రజలకు ఇప్పటివరకు ఎటువంటి హక్కులు గత ప్రభుత్వాలు కల్పించలేదని, కానీ ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృడ సంకల్పంతో దానిపై శాశ్వత హక్కులు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని దానిలో భాగంగా ఈరోజు ప్రజలకు పూర్తి హక్కులతో రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇండ్ల స్థలాలు అందించడంతో పాటు శాశ్వత భూమి పట్టాలు అందించి వారికి ఇండ్ల నిర్మాణానికి ఈ ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రారంభం నుంచి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని పేర్కొన్నారు

అదేవిధంగా ప్రభుత్వం ఈ మధ్య కాలంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటలింగ్ చట్టం గురించి ఆందోళన చెంద వద్దని పిలుపు నిచ్చారు. భారతదేశంలో భూమిపై హక్కులు అనే విధానంపై గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయని మంత్రి అన్నారు. అనేక అధ్యయనాలు తరువాత భావి తరాలకు భూమిపై పూర్తి సంపూర్ణ హక్కులు కోసం చేపట్టామని వివరించారు. ఇప్పటికిప్పుడు చట్టాన్ని ఆగమేఘాలమీద అమలు చేయడం లేదని అ?న్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా దేశ వ్యాప్తంగా టైటిలింగ్ యాక్ట్ తీసుకురావడానికి ప్లానింగ్ కమిషన్ ద్వారా అధ్యయనం చేస్తోందని అన్నారు. భూమిపై పెట్టుబడి పెట్టి ప్రాజెక్టులు మొదలు చేసేలోపు కొన్ని వివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. అందుకే దేశవ్యాప్తంగా 2019లోనే టైటిల్ గ్యారెంటీ చట్టాన్ని మిగతా 2లో

## తూర్పు కనుమలలో

# గిరిజన సాంస్కృతిక యాత్ర

## జనవరి 26 నుంచీ ఫిబ్రవరి 4 వరకూ జైపూర్ నుంచి విశాఖ వరకూ

విశాఖపట్నం, జనవరి 12, మేజర్‌న్యూస్ :తూర్పు కనుమలలోని గిరిజనుల సంస్కృతి , సంప్రదాయాలు, వారసత్వ సంపదను ప్రపంచానికి తెలియజేసేందుకు జనవరి 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు గిరిజన సంస్కృతిక యాత్ర ను నిర్వహిస్తున్నట్టు వనవాసి కళ్యాణ ఆశ్రమం యాత్ర ప్రముఖ్ ఉబ్బేటి నాగేశ్వరావు చెప్పారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంతో కలిసి ఆంధ్రప్రదేశ్ వనవాసీ కళ్యాణ ఆశ్రమం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని శుక్రవారం విశాఖలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. యాత్ర సహ ప్రముఖ్ వలురౌతు మోహన్ రావు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ఆంధ్ర ప్రదేశ్ సంఘటన కార్యదర్శి విద్యాధర మహంతో, వనవాసి నగర ప్రముఖ్ అద్దేపల్లి ఈశ్వర్ లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎంతో ఉన్నతమైన గిరిజన జీవన శైలి ,సంస్కృతి సాటి ప్రపంచానికి ఆదర్శం అని, ఎన్నో అంశాలను గిరిజన నుంచి సాటి సమాజం నేర్చుకుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజన సంస్కృతి ద్వారానే తూర్పు కనుమలు సుసంపన్నం అయ్యాయని అన్నారు. గిరిజన సంప్రదాయాలు సంస్కృతి ,కళలు వంటివి అంతరించిపోకుండా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆ లక్ష్యంతోనే యాత్రను చేపట్టామని వివరించారు. గిరిజనుల సాంప్రదాయక పరిజ్ఞానాన్ని వెలికితీసి దేశాభివృద్ధికి ఉపయోగపడేలా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గిరిజన ఆచార సంప్రదాయాలు ,సంస్కృతి హక్కులకు కూడా ప్రమాదం పొంచి ఉందని వీటిని రక్షించాల్సిన అవసరాన్ని ఈ యాత్ర గుర్తు చేస్తున్నదని అన్నారు. జనవరి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు జైపూర్ లో ప్రారంభమయ్యే ఈ యాత్ర



కోరాపుట్ ,పెద్దబయలు, అరకు లోయ, హుకుంపేట, పాడేరు మినుములూరు, వంట్లమామిడి కోనం, ఎస్.కోట ,విజయనగరం అనందపురం ,సింహాచలం మీదుగా నాలుగో తేదీన విశాఖ చేరుకుంటుందని చెప్పారు. ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఆంధ్రా విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాలులో ముగింపు సభ జరుగుతుందని చెప్పారు . గిరిజనుల మూలికా వైద్యం ,గీతం ,సాహిత్యం ,నాట్యం విలువిద్య , కొండలు ఎక్కటం, చెట్లు ఎక్కడం వంటివాటిని సాటి సమాజానికి నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గిరిజనులు ప్రకృతి ఆరాధకులని పర్యావరణ పరిరక్షణకు పాటుపడి జీవన వైవిధ్యాన్ని కాపాడారని గుర్తు చేశారు. ఒడిస్సా లోని నందపురం, జయపూర్ లను పాలించిన గిరిజన రాజులు ఆంధ్ర విశ్వవిద్యాలయంమిగతా 2లో

# అంబేద్కర్ అందరివాడు

## కలెక్టరేట్ లో అంబెద్కర్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరంబ్యూరో, జనవరి 12, మేజర్‌న్యూస్ :**కుల మతాలకు అతీతంగా అన్నివర్గాల వారి హక్కుల కోసం, అభ్యున్నతి కోసం పాటుపడిన అంబేద్కర్ అంద రివాడని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. చిన్నప్పటి నుండి వివక్ష కు గురైన అంబెద్కర్ వివక్షకు విరుగుడు చదువు , విజ్ఞానం అని భావించి అనేక శాస్త్రాలను చదివారని అన్నారు. సామాజిక సమతా సంకల్ప మహోత్సవం లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో అవగాహనా సదస్సు ఘనంగా నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నాగలక్ష్మి, జె.సి మయూర్ అశోక్, దళిత నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత సమాచార శాఖ వారు అంబేద్కర్ జీవిత చరిత్ర పై ఏర్పాటు చేసిన ఫోటో ఎక్సిబిషన్ ను కలెక్టర్, జె సి సందర్శించారు. అనంతరం

# గుంటూరు వరకూ డబుల్ డెక్కర్

## ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను పొడిగింపుతో ఊరట

విశాఖపట్నం, జనవరి 12, మేజర్‌న్యూస్ :విశాఖ- విజయవాడ మధ్య ప్రయాణించే డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్ ప్రెస్‌ను గుంటూరు వరకూ పొడిగించారు. విజయవాడ-హుబ్బళ్లి అమరావతి ఎక్స్ ప్రెస్ ను నర్సాపూర్ వరకూ, నంద్యాల-కడప ఎక్స్ ప్రెస్ రైలును రేణిగుంట వరకు పొడిగించిన భారతీయ రైల్వే విశాఖ-విజయవాడ మధ్య నడుస్తున్న ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా గుంటూరు వరకూ పొడిగించారు. ఏపీలో నడుస్తున్న ఈ మూడు రైళ్ల సర్వీసులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం గుంటూరు స్టేషన్‌లో ఈ సేవలను ప్రారంభించారు. విశాఖ- విజయవాడ మధ్య రైళ్ల డిమాండ్ గట్టిగానే ఉంది. ఆ మార్గంలో ఎన్ని రైళ్లను నడిపినా అవన్నీ నిండిపోతుండడంతో డబుల్ డెక్కర్ రైలును అప్పట్లో ప్రతిపాదించారు. అయినప్పటికీ రైలు ఫుల్లుగా నిండిపోతుండడంతో పాటు గుంటూరు వరకూ డిమాండ్ ఉండడంతో ఆ మేరకు రైల్వే పచ్చ జెండా ఊపింది. అధునాతన మంచి సౌకర్యాలతో కూడిన ఈ డబుల్ డెకర్ రైలు ఇప్పటివరకూ విశాఖ నుంచి విజయవాడ వరకే వెళ్తుండగా ఇకపై గుంటూరు వరకు వెళ్లనుంది. విశాఖపట్నం-విజయవాడ-విశాఖపట్నం (22701/22702) మధ్య మిగతా 2లో

# సామాజిక న్యాయమే జగనన్న అజెండా

## టిక్కెట్ల కేటాయింపులో సమన్యాయం - ప్రజలకోసం రూ.4 లక్షల కోట్లు పైగా సంక్షేమ పథకాలకు ఖర్చు- శతశాతం ఫలితాలు సాధిద్దాం కలసికట్టుగా గెలిపిద్దాం - జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, జనవరి 12 మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయమే జగనన్న అజెండా అని మరోసారి నిరూపించు కున్నారని జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నరసన్నపేటలో టెక్కలి, ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్తలు దువ్వాడ శ్రీనివాస్, పిరియా విజయ, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ లతో కలిసి మీడియా మిగతా 2లో





**విజయనగరం జిల్లా ఎన్. డి.పి.సూర్య కాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారు పాల్గొన్న జిల్లా బ్యూరో గొర్లె సూరిబాబు, రిపోర్టర్లు ఆర్.వి.తిరుపతిరావు,రావాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు (విజయనగరం మేజర్‌న్యూస్)**

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



**శ్రీకాకుళం,జనవరి,12, మేజర్‌న్యూస్:**గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవంను నిర్వహించనున్నట్లు తెలిపారు. వేదిక, స్టాల్స్, సిటింగ్ ఏర్పాట్ల చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ నిర్వహణకు మైదానాన్ని సిద్ధం చేయాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ని సమన్వయం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ ను ఆయన ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ శాఖలు తమ శాఖల ప్రగతిని తెలియజేసే శకటాల ప్రదర్శనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. స్టాల్స్ ఏర్పాటు చేసే శాఖలు సిఈఓ సెట్ శ్రీ, డిసిఓలను సంప్రదించాలన్నారు. స్టాల్స్ ఏర్పాటు చేసే శాఖల్లో ఆడుదాం ఆంధ్రా, పరిశ్రమలు, ఆస్తుల పంపకాల శాఖలు, తదితర శాఖలు ఏర్పాటు చేయాలని, స్టాల్స్ ఏర్పాటు చేసే శాఖలు డి.ఆర్.డి.ఏ పిడిని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. పరేడ్ కు పోలీసులు, ఎన్.సి.సి. కేడెట్లు, సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవం నిర్వహించే మైదానంలో ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని డివిఈఓ, జిల్లా విద్యా శాఖ అధికారిని, స్వాతంత్ర్య సమర యోధులు, ప్రజా ప్రతినిధులు, ప్రోటోకాల్ చూసుకుని ఆహ్వానాలు పంపాలని డిఆర్ఓలను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించాలన్నారు. వేదిక ఏర్పాట్లపై సమీక్షించారు. డిగ్రీ కళాశాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డియంహెచ్ఓ ను ఆదేశించారు. ఆహ్వానం అందరికి అందాలన్నారు.

**19 తేదీ నాటికి ప్రశంసా పత్రాల జాబితాలు అందాలి**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాలకు సంబంధించి జాబితాను ఈ నెల 19వ తేదీలోగా ఫోటోలుతో డిఆర్ఓ కు అందజేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. ఉద్యోగుల పేర్లతోపాటు వారు ఏ విధంగా ప్రశంసా పత్రానికి అర్హులో తెలియజేస్తూ వివరణ విధిగా మిగతా 2లో

# ప్రజా సర్వేలో జోగారావుదే పై చేయి

## ఉత్కంఠ ఊగిసిలాటలో దాదాపు టికెట్ ఖరారు.. ఫుల్ జోష్ లో ఎమ్మెల్యే వర్గీయులు ఇక ఎన్నికల్లో గెలుపు కోసం అడుగులు ఝార్

(జి గోపాల్ రావుబిమన్యం జిల్లా ప్రతినిధి)

పార్వతీపురం, జనవరి 12, మేజర్ న్యూస్.. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని 35 నియోజకవర్గాల్లో పార్వతీపురం నియోజక వర్గానిది ప్రత్యేక స్థానం. రాజకీయంగా వర్గాలపరంగా దాదాపు అన్ని పార్టీల్లో ఎక్కడ ఆశావాహుల్లో ఉన్న పోటీ ఇంకెక్కడ ఉండదంటే అతిశయోక్తి కాదు. పేరుకే రిజర్వుడు నియోజకవర్గ అయినప్పటికీ విషయం వచ్చినప్పుడు జనరల్ స్థానాల్లో కూడా ఇక్కడ ఉన్న నువ్వా నేనా అన్న పరిస్థితి ఎక్కడ కానరాదు. ఇక విషయానికి వస్తే నియోజకవర్గం నుండి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంతమంది టికెట్ ఆశించినప్పటికీ ప్రధానంగా సిట్టింగ్ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, టిడ్ కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని ల మధ్య ఉత్కంఠ ఆశావాహ పోటీ చోటుచేసుకుంది. రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్టు నాదంటే నాది అన్న చందంగా అందరూ వారి వారి మార్గాల్లో ప్రచారం చేసుకున్నారు. ఎమ్మెల్యేగా జోగారావు అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ మరోవైపు తనదైన శైలిలో పార్టీ పెద్దల తలలో నాలుకలా మెదులుతూ రాజకీయాన్ని నెరపి ముందుకు పోయారు. మొదటినుండి బొత్స కుటుంబంలో ఒకరిగా మెలుగుతున్న జోగారావు అన్ని దశల్లోనూ అనుకూల ప్రతికూల పరిస్థితులకు వేరవకొండ తన కార్యక్రమాలను తాను చేసుకుపోతూ తనకున్న రాజకీయ చతురత, నియోజకవర్గ ప్రజల మద్దతు కూడగట్టుకుంటూ మరింత ముఖ్యంగా తనకు గాడ్ ఫాదర్ గా ఉన్న మంత్రి బొత్స నే సర్వస్వం అనుకుని ఉంటూ మెలిగారు. టిట్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్ కూడా మిగతా 2లో

# ల్యాండ్ టైటలింగ్ చట్టం గురించి ఆందోళన వద్దు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకురావాలని కేంద్రప్రభుత్వం ప్రయత్నించిందని ఆయన అన్నారు.. అన్నీ చట్ట ప్రకారం జరుగుతాయని, న్యాయస్థానాలు ఇచ్చే సలహాలు తీసుకుంటామని చెప్పారు. ఇంకా ఎలాంటి రూల్స్ విధించాలో కసరత్తు జరుగుతోందని తెలిపారు. భారత ప్రభుత్వం అధ్యయనం చేసిన అంశాల్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే చేపట్టిందని పేర్కొన్నారు. ఈ చట్టం పూర్తి స్థాయి అమలుకు అందరి సలహాలు పాటిస్తామని అన్నారు. రాష్ట్రంలో 17 వేల గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల అప్డేషన్, సర్వే జరుగుతున్నాయని చెప్పారు. వివాదాలు లేని రికార్డులు తయారవుతాయని చెప్పారు. ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఏపీలో జరుగుతున్న సర్వే గురించి తెలుసుకుంటున్నారని అ?న్నారు. రికార్డులన్నీ అప్ డేట్ అయ్యాక, సర్వే పూర్తయ్యాక చట్టం నోటిఫై చేస్తామని చెప్పారు. ఇదంతా అయ్యేందుకు కొన్ని నెలల సమయం పడుతుందని పేర్కొన్నారు.టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత 30 నుంచి 40 సంవత్సరాలుగా పరిష్కారం కానీ భూ సమస్యలను ఈ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజలకు భూమిపై సంపూర్ణ హక్కులు కల్పించేందుకు పూర్తి చర్యలు చేపట్టిందని అన్నారు. గాజువాక హౌసింగ్ సొసైటీ భూ సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే చొరవతో శాశ్వత పరిష్కారం చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆక్రమిత భూములను రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ ప్రభుత్వం చేపట్టిందని, గత ప్రభుత్వాలు ఎందుకు ఉపయోగం లేని పట్టాలు అందించి ప్రజలను మోసం చేశాయని అన్నారు. ప్రజలకు ఇంత గొప్ప ఆస్తిని అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున మాట్లాడుతూ గాజువాక హౌసింగ్ సొసైటీ మరియు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆక్రమిత భూములు యొక్క రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఈరోజు కన్వేయన్స్ డీడ్స్ ప్రజలకు అందించడం ఎంతో శుభ పరిణామం అని పేర్కొన్నారు. భూమిపై శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చిరకాలం గుర్తు ఉంటుందని అన్నారు. ఈరోజు ఇక్కడ గాజువాక హౌసింగ్ సొసైటీ ద్వారా ప్రభుత్వ ఆక్రమిత భూములలో నివాసం ఉంటున్న 7026 మందికి కన్వేయన్స్ డీడ్స్ ని అందించుట కోసం చర్యలు చేపట్టామని అన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆక్రమిత భూముల్లో నివాసం ఉంటున్న మరొక 6260 మందికి కూడా కన్వెన్షన్ డీడీలు ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. అదేవిధంగా 39 మంది ఉక్కు కర్మాగార నిర్వాసితులకు కన్వేయన్స్ పట్టాలు , 40 మంది ఫార్మాసిటీ భూనిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేస్తున్నామని వివరించారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న గాజువాక హౌసింగ్ సొసైటీ భూములకు శాశ్వత పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు సుమారు మొత్తం 1500 కోట్ల రూపాయల విలువ గల భూమిని ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన అందించడం ఎంతో శుభ పరిణామం అని పేర్కొన్నారు. గాజువాకలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి వాటిపై ఎటువంటి శాశ్వత హక్కులు లేవని ముఖ్యమంత్రి చొరవతో దీనికి శాశ్వత పరిష్కారం ఈ ప్రభుత్వ హయాంలో చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ముందుగా రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున , ఎమ్మెల్యే లు తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజు , స్థానిక కార్పొరేటర్లు, మాజీ ఎమ్మెల్యే ల తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం లబ్ధిదారులకు రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున , ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు తో కలిసి పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్, డిసిఎమ్ఎస్ చైర్ పర్సన్ పల్లా చినతల్లి , గాజువాక నియోజకవర్గం ఇన్చార్జి ఊరకుటి రామచంద్ర రావు, మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరమణ ,స్థానిక కార్పొరేటర్లు , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ జోనల్ కమిషనర్, రెవెన్యూ సిబ్బంది ,ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలకు పూజలు



**పూసపాటిరేగ, జనవరి 12, మేజర్‌న్యూస్:** మండలంలోని పురాతన కోనాడ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు చేరడంతో వాటికి శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ అక్షింతలు, కరపత్రాలను కోనాడ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. శ్రీరాముని జన్మస్థా నం అయిన అయోధ్య వృత్తాంతమును ప్రచారం చేయడమే కాకుండా ఈనెల 22న అయోధ్య రామాలయం వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు వాడ్రేపు నాగరాజ్ శర్మ వివరించారు. అయోధ్యకు సంబంధించిన శ్రీరాముని కరపత్రాలు ఇంటింటికి వెళ్లి వాటిని భక్తులకు అందించడమే కాకుండా రామజన్మభూమి పవిత్రతను సందేశం రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వేస్టేషన్లో కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

వెంటే పరుగులు పెట్టిన పోలీసులు ప్రయాణికుల సాయంతో అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా కిందకు దింపి ఆస్పత్రికి తరలించారు.అయితే సదరు యువకుడికి మతి స్థిమితం సరిగా లేదని తెలుస్తోంది. అందుకే ఇలా అసాధారణంగా ప్రవర్తించాడని తెలుస్తోంది. రైల్వే పోలీసులు చాక చక్యంగా వ్యవహరించి యువకుడిని పట్టుకోవడంతో ప్రయాణీకులతో పాటు జిల్లా యంత్రాంగం, రైల్వే యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. ఆ యువకుని పూర్వాపరాలు తెలుసుకునే పనిలో పోలీసులు పడ్డారు.

## ప్రజా సర్వేలో జోగారావుదే పై చేయి

(మొదటి పేజీ తరువాయి)

తనకు అంది వచ్చిన చైర్మన్ పదవిని రాష్ట్రవ్యాప్తంగా చిత్తశుద్ధితో చేపట్టి ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించడం ద్వారా జగనన్న దృష్టిని ఆకర్షించగలిగారు. ఆయనతోపాటు సీఎంవో పెద్దలు, తాజా మాజీ రీజినల్ కోఆర్డినేటర్లు విజయ్ సాయి రెడ్డి, వై వి సుబ్బారెడ్డి తదితరుల వద్ద తన స్థానాన్ని పదిల పరుచుకోవడంతోపాటు గత ఎన్నికల్లో అధిష్టానం కోరిక మేరకు టికెట్ త్యాగం చేసి రాబోయే ఎన్నికల్లో టికెట్ హామీ పొందాలని నమ్మకంతో పార్టీ పెద్దల మన్ననలు పొందుతూ అధిష్టానం ఇచ్చిన మాట ప్రకారం టికెట్ వస్తుందన్న ఆశలను ఇంతవరకు సజీవంగా ఉంచుకున్నారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అన్ని వర్గాల ప్రజలతో మమేకం ఐ సంపాదించుకున్న గుర్తింపు అంతకుమించి మహిళా కోట బలమైన సామాజిక వర్గం తనకి కలిసి వస్తాయని ప్రతి సీటు పార్టీకి కీలకమైన నేపథ్యంలో నియోజకవర్గంలో పేరు సంపాదించుకున్న తనకు బొత్స ఆశీస్సులు కూడా కలిసి వచ్చి టిక్కెట్టు వస్తుందని నమ్మకాన్ని బాగా పెంచుకున్నారు. విషయానికొస్తే టిక్కెట్ ఆశించిన అభ్యర్థులంతా ఉమ్మడి విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి కన్వీనర్ మంత్రి బస్సు సత్యనారాయణ ఆశీస్సులను ఆశించడం గమనార్హం. ప్రస్తుత రాజకీయ సమీకరణాలు పరిస్థితుల నేపథ్యంలో పార్టీ పెద్దలు అన్ని కోణాల్లో ఆలోచించి దీటైన అభ్యర్థిగా అలజంగి జోగారావును నిర్ణయించడంతో చివరకు జోగారావుది పై చేయిగా మిగిలినట్లు పార్టీ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతుంది దాదాపుగా టికెట్ ఖరారు అయిపోయినట్లు పార్టీలో ప్రచారం ఊపు అందుకుంది. అధికారికంగా అధిష్టానం ప్రకటించడం మాత్రమే మిగిలిందని వైఎస్ఆర్సిపి శ్రేణులు నుండి విశ్వసనీయ సమాచారం. నాలుగో విడత అభ్యర్థుల ప్రకటనలో జోగారావు పేరు కచ్చితంగా ఉంటుందని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి సమాచారం వచ్చిందని శ్రేణులు గుసగుసలాడుకుంటున్నారు దాంతో ఎమ్మెల్యే వర్గీయులు ఆనందం రెట్టింపు అవుతుంది మొదటి ఘట్టం పూర్తయినందున రానున్న ఎన్నికల్లో గెలుపు వ్యూహాలకు నేతతో పాటు నాయకత్వం పదులు పెడుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా జోగారాకు టికెట్ కేటాయింపు ఖరారు అయిందన్న సమాచారం నియోజకవర్గంలో ప్రచారం కావడంతో పార్టీ వర్గాల్లో ఆత్మసంతృప్తి భరోసా నిశ్చిందనలో సందేహం లేదు.

## సామాజిక న్యాయమే జగనన్న అజెండా

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఎల్లప్పుడూ నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు అని అంకితభావంతో వారి సంక్షేమం కోసం తపిస్తున్నారని అన్నారు. అందువల్లే రాజ్యాధికారంలో కూడా వారందరికీ పెద్దపీట వేయాలనే సంకల్పంతోనే ఉంటారన్నారు. ఈ విషయం మరోసారి రుజువుచేశారన్నారు. జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు, పార్లమెంటు నియోజకవర్గానికి సమన్వయకర్తలుగా బీసీలనే నియమించి బీసీల పట్ల తన ఔదార్యాన్ని చాటుకున్నారని అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయను, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా దువ్వాడ శ్రీనివాస్ను, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా పేరాడ తిలక్ ను నియమించారన్నారు. మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఇదేవిధంగా సిఎం జగన్ సామాజిక సమతూకాన్ని పాటించనున్నారన్నారు. ఎల్లప్పుడూ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలను ఉపయోగించుకుని అందలాలెక్కే చంద్రబాబునాయుడు తన అవసరం తీరాక వారిని తొక్కేశారని, కానీ జగన్ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచీ వారందరికీ న్యాయం జరుగుతోందన్నారు. పార్టీ నిర్దేశాలకు అనుగుణంగా కలిసికట్టుగా పనిచేసి శతశాతం ఫలితాలు సాధిస్తామన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ నేటి వరకూ ప్రజలకోసం రూ4 లక్షల కోట్లుపైగా సంక్షేమ పథకాల కింద ప్రజలకు అందించామన్నారు. ప్రతి ఇంటా అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం జగన్ చేసిన అభివృద్ధి ఏమిటో అంతా కళ్ళముందే అందరికీ కనిపిస్తోందని అన్నారు. 175 అసెంబ్లీ స్థానాల్లో, 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో కచితంగా వైసీపీ విజయం సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో కళింగకొమటి కార్పొరేషన్ అధ్యక్షుడు అంధవరపు సూరిబాబు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళి, కోరాడ చంద్రభూషణ్ గుప్తా, చింతు రామారావు, రాజాపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

విజయం సాధించి తీరుతా పిరియా విజయ, సమన్వయకర్త, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కచ్చితంగా వైసీపీ విజయాన్ని సాధిస్తుంది. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వైసీపీని గెలిపించడానికి కృషిజరుగుతోంది. మొట్టమొదటిగా ఈశాన్యం మూలలో ఉన్న ఇచ్ఛాపురం నుంచే వైసీపీకి తొలివిజయాన్ని ఇచ్చేలా ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. గడప గడపకూ ఘనస్వాగతాలు పలుకుతున్న ప్రజలే ఇందుకు రుజువు.

వైసీపీ విజయం తథ్యం

దువ్వాడ శ్రీనివాస్, సమన్వయకర్త, టెక్కలి

టెక్కలి నియోజకవర్గంలో మరింత సమన్వయంతో కృషిచేసి విజయం సాధిస్తా. నాపై నమ్మకంతో గతంలో ఎంఎల్సిగా అవకాశం కల్పించారు. దానికి తగినవిధంగా న్యాయం చేస్తూవస్తున్నాను. ఇప్పుడు మరింత నమ్మకాన్ని పెట్టారు. దీనికి ప్రతిఫలంగా టెక్కలి సీటుని వైసీపీ విజయాల ఖాతాల్లో వేస్తాము. టెక్కలి పరిధిలో మూలపేట పోర్టు, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిరూపిస్తున్నాయి జగన్ మన ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చాటిచెబుతున్నాయి.

అన్నివర్గాల అభిమానంతో గెలుస్తా పేరాడ తిలక్, సమన్వయకర్త, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం

అన్ని వర్గాల ప్రజల అభిమానంతో విజయాన్ని సాధిస్తాను. నాపై సీఎం జగన్ ఎంతో నమ్మకాన్ని పెట్టారు. ప్రజలకు మంచిచేసేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఇప్పటికే అందరికీ ఎంతో ప్రేమాభిమానాలు పెరిగాయి. సీఎం జగన్ ని తమ కుటుంబ సభ్యునిగా ప్రజలు భావిస్తున్నారు.

## వైభవ వెంకటేశ్వర స్వామి ధనుర్మాసం మహోత్సవం



**బొబ్బిలి, జనవరి 12, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పూలభాగ,సింగారపు వీధిలో వేలంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం కూడరై వెల్లుం (ప్రసాదానికి ప్రసిద్ధి )ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమం లో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు, భక్తులు వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలు సేకరణ..



**కురుపాం, జనవరి 12, మేజర్‌న్యూస్:** కురుపాం మండల కేంద్రంలో 32వ రోజు సందర్భంగా కోటి సంతకాలు సేకరణ నిర్వహించారు రోడ్డుపై వెళ్తున్న ప్రజలతో సంతకాలు సేకరించి నిరసన తెలియజేశారు సమ్మె సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ ఆధ్వర్యంలో పలు రకాల నిరసనలు కార్యక్రమలు కురుపాం మండల కేంద్రంలో నిర్వహించి జీవో నెంబర్ రెండు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని అంగనవాడి నిరసనకు సంబంధించిన డిమాండ్స్ వెంటనే నెరవేర్చి తీరాలని రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి మానుకొని అంగన్వాడి డిమాండ్స్ సానుకూలంగా నెరవేర్చాలని అంతవరకు ఈ పోరాటం ఆగదని అంగన్వాడి యూనియన్ అండ్ వర్కర్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. సరళ కుమారి, కురుపాం ప్రాజెక్ట్ కార్యదర్శి జె. సరోజ, సెక్టార్ లీడర్స్ ఎం. మీనాక్షి, డివి. రత్నం, బి. జయలక్ష్మి, ఎస్. సులోచన, బి. జ్యోతిలక్ష్మి, సుమతి పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

తెలియజేయాలన్నారు. ప్రశంసా పత్రం పొందినవారికి సార్ధకత ఉండాలని చెప్పారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ వేదిక ఏర్పాట్లలో ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా చూడాలని, సాంస్కృతిక కార్యక్రమాలకు ముందుగానే సిద్ధంగా ఉండాలని చెప్పారు. స్పీచ్ నోట్, తదితర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున సరిపడే మాస్క్ లు అందుబాటులో ఉంచాలని, ప్రస్తుతం కోవిడ్ కేసులు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ డియంహెచ్ఓ ను అడుగగా డిశంబరు 28 నుండి ఇప్పటి వరకు 23 పాజిటివ్ కోవిడ్ కేసులు వచ్చినట్లు డియంహెచ్ఓ కలెక్టర్ కు వివరించారు. అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, పరేడ్ పై వివరించారు. ఈ సమావేశంలో టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు,సిహెచ్. రంగయ్య, ఉప కలెక్టర్ పద్మావతి, డిపిఓ రవి కుమార్, డ్వామా పీడీ చిట్టిరాజు, డిఆర్డిఎ పిడి విద్యాసాగర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ ప్రసాదరావు, ఎపిసి జయ ప్రకాష్, డిఈఓ వెంకటేశ్వర్లు, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ,=ఆర్టీఓ గంగాధర్, ఎల్డీయం సూర్యకిరణ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి శాంతి శ్రీ, వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్, సిపిఓ లక్ష్మీ ప్రసన్న,పాల్గొన్నారు.

## గుంటూరు వరకూ డబుల్ డెక్కర్

మొదటి పేజీ తరువాయి

నడిచే ఈ డబుల్ డెకర్ రైలు.. విశాఖపట్నం నుంచి ఉదయం 05.20 గంటలకు బయలుదేరి 11:25 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 11:25 గంటలకు బయలుదేరి 11.35 గంటలకు గుంటూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంటుంది. ఇక తిరుగు ప్రయాణంలో రైలు నం.22702 గుంటూరు-విజయవాడ- విశాఖపట్నం గుంటూరులో 16.00 గంటలకు బయలుదేరి 17.05 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి 17.15 గంటలకు బయలుదేరి 22..22 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఇక రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ స్టేషన్‌లలో మాత్రమే ఆగుతుంది.

## గిరిజన సాంస్కృతిక యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

స్థాపనలో, విశాఖ అభివృద్ధిలో కీలకపాత్ర వహించారని ఆ విషయాలను కూడా యాత్ర బహిరంగ పరుస్తుందని చెప్పారు. తూర్పు కనుమల గిరిజనుల వైభవాన్ని, సాహసాన్ని ఈ యాత్ర చాటిచెప్పనుందని అన్నారు. ముగింపు సమావేశానికి గిరిజనులంతా కుటుంబంతో కలసి రావాలని ఆహ్వానించారు.

## అంబేద్కర్ అందరివాడు

మొదటి పేజీ తరువాయి

జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్యోగం కోసం ఉన్నత చదువులు చదవలేదని, విజ్ఞానార్జన కోసం, సమాజానికి తన చదువు ఉపయోగపడాలని చదివారని తెలిపారు. చదువే కాకుండా కుల, మత, రాజకీయ, ఆర్థిక అంశాల పై అనేక పుస్తకాలను రచించారని , విద్యార్థులు కొంత సమయాన్ని కేటాయించి వారి రచనలను చదవాలని, ప్రతి విద్యార్థి అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. సచివాలయ పరిధిలో ఫ్లెక్సీ ల పై తీసుకున్న సంతకాల తో కూడిన ఫ్లెక్సీల ను అంబేద్కర్ స్మృతి వనం లో డిస్ప్లే చేస్తారని తెలిపారు. దళిత నాయకుల అభ్యర్థన మేరకు కలెక్టరేట్ లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, అంబేద్కర్ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ వెల్లడించారు.జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ ఈ నెల 19 న డా.బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్య మైదానం లో 19 ఎకరాల విస్తీర్ణంలో 404 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో ఈ నెల 9 నుండి 19 వరకు సచివాలయ పరిధి లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి తర్వాత మానవ హారం, మారథాన్, రక్తదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని, ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గొప్పదనం పై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ పై గంటాన అప్పారావు, వేపాడ కు చెందిన అంబెద్కర్ కళా బృందం వారు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో ట్రైబల్ యూనివర్సిటీ ఆచార్య జితేంద్ర మోహన్, డివిఎంసి సభ్యులు జయరాజ్, భానుమూర్తి, శ్రీను, దళిత నాయకులు ఉదయ్ భాస్కర్, రామునాయుడు,తదితరులు ప్రసంగించారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, డి ఐ పి ఆర్ ఓ డి.రమేష్, టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, జెస్డబ్లుఓ నిర్మలా దేవి తదితరులు పాల్గొన్నారు

## బంగారు బుల్లోడు సేవాసమితి అద్వర్యం లో ఉచిత మెగా వైద్య శిబిరం



**లక్కవరపుకోట, జనవరి 12, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లోని సంగం వీధిలో గల బంగారు బుల్లోడు సేవాసమితి విశ్వబ్రాహ్మిన సంగం అద్వర్యంలో శుక్రవారం ఉదయం విశాఖ పట్నం కి చెందిన ఓమ్ని ఆర్ కె హాస్పిటల్ వారి సౌహన్యం తో స్వామి వివేకానంద జయంతి సందర్బంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసారు ఈ వైద్య శిబిరంను టీడీపీ సీనియర్ నాయకులూ శ్రీనాదు పెదబాబు వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించి ప్రారంబించారు ఈ వైద్య శిబిరంలో ఆంకాలజీ, ఎముకలు, కీళ్ల నొప్పులు స్త్రీల వ్యాధులు జనరల్ జబ్బులకు సంబందిం చిన ప్రముఖ వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి వైద్యం అందించారు చ అలాగే ఉచితంగా మందులు టెస్ట్ లు చేసి అందజేశారు మొత్తం 200 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు అని ఈ కార్యక్రమం లో ఓమిని ఆర్కే హాస్ఫటల్ డాక్టర్స కేకే నాయుడు ఎండి డాక్టర్ శృతి గైనకాలజిస్ట్ ఇతర వైద్య సిబ్బంది వీరిని నాని బంగారు శేఖర్ సురేష్ ఎం సత్తిరాజూ బంగారు రూప పాల్గొన్నారు.

## పంచాయతీలకు వచ్చిన నిధులను సకాలంలో ఖర్చు చేయాలి

**- పంచాయతీ వనరులను పెంచుకునేందుకు పాలకమండలి కృషి చేయాలి**

**- గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా తరగతులను నిర్వహించిన అధికారులు**



**పూసపాటిరేగ, జనవరి 12, మేజర్‌న్యూస్:** పంచాయతీలను ఆహ్లాదకరంగా ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ పాలకమండలి కృషి చేయాలని మండల పంచాయతీ విస్తరణ అధికారి డి శ్రీనివాస్ తెలిపారు. జి పి డి పి శిక్షణా తరగతులను ఎంపీపీ మహంతి కళ్యాణి లాంచినింగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ శిక్షణా తరగతులను ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ వీధి దీపాలు, చెత్త సుత్తి రహదారులు వేస్తే సరిపోదని మిగిలిన వాటి కూడా ప్రాధాన్యం ఇచ్చినప్పుడే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికి కూడా చాలావరకు పంచాయతీలు ప్రత్యేక మరుగుదొడ్లు లేక బహిర్భూములకే పరిమితం అవుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరూ తలవంచుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అసహనం వ్యక్తం చేశారు. శిక్షణా తరగతుల అనంతరం పంచాయతీల్లో అభివృద్ధి ప్లాను ఉంటుందని ఈ ప్లాన్ ప్రకారం సకాలంలో నిధులను ఖర్చు చేసి పంచాయితీలు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే బాధ్యత పంచాయతీ పాలక మండలి పై ఉందన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్

విశాఖపట్నం, జనవరి 12, మేజర్‌న్యూస్ :శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు వన్ టౌన్ ప్రాంతంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న పలువురికి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులకు ఎంతో స్ఫూర్తిదాయకమైన స్వామి వివేకానంద వ్రాసిన పుస్తకాలు చదివి వారినీ మార్గదర్శకంగా తీసుకోవాలని అన్నారు. అటువంటి మహనీయుల అడుగుజాడల్లో నడవడం వలన మంచి నడవడిక తో పాటు ఉన్నతమైన స్థానంలో నిలిచిపోతారని చెప్పారు. ఆయన పేరుతో స్వామి వివేకానంద స్వతంత్ర సంస్థ స్థాపించి అనేక సేవలు





అందిస్తున్న ప్రతినిధులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, అంధులు జర్నలిస్టులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తో అలరించిన చిన్నారులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివేకనంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ్ కుమార్, స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, స్టేట్ మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చందర్, యువ నాయకులు ద్రోణం రాజు శ్రీవత్సవ, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ, లీడర్ పత్రిక అధినేత వివి రమణమూర్తి, హనుమంత రావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లి సింహాచలం, ముజేబఖాన్, సనపల రవీంద్ర, బాబ్జి, తిత్తి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శనీయుడు వివేకానందుడు



**వంగర, జనవరి 12, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద యువతకు ఆదర్శ నీయుడు అని ఆయన మార్గము అనుసరనీయ మని వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రదానోపాధ్యాయులు బి.ఈశ్వర రావు. కె. పారినాయుడు అన్నారు. శుక్రవా రం స్వామి వివేకానందుడు. జన్మదినోత్సవం సందర్భంగా వివేక్ మాస్టర్ మైండ్ పాఠశాల ఆవరణ లో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుడు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేశారని అన్నారు. ప్రతి విద్యార్థి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యసరచన వకృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశార ఇందులో స్థానిక ఎంపీటీసీ సభ్యులు కె. పద్మా సర్పంచ్ కె. భారతి. ఉపాధ్యాయులు వెంకటపతి ,చక్రపాణి , విశాలాక్షి , దాలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని వారిపై చర్యలు

### స్పందన ఫిర్యాదులు సకాలంలో పరిష్కారం

### ఈ వారం 87 విజ్ఞప్తులు-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జనవరి 12:మేజర్ న్యూస్ :ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న స్పందన జగనన్నకుచెబుదాం కార్యక్రమానికి సకాలంలో హాజరు కానివారిపై చర్యలు తప్పవని కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశమందిరంలో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ కే. కార్తిక్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వివి రమణ ఫిర్యాదుదారుల నుండి 87 విన్నపాలు స్వీకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన లో అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి విచారాణాదికారిని నియమించాలని, సమస్య పరిశ్కారానికి చొరవ చూపి, పరిష్కార చర్యను సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఆదేశించారు. అదేవిధంగా జగనన్నకు చెబుదాం పోర్టల్ లో అందిన ఫిర్యాదులపై కూడా సకాలంలో స్పందించాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు సకాలంలో లాగిన్ అవ్వక పోవటం, సమస్య పరిష్కారం కాకుండా ఐనట్లు అప్లోడ్ చేయడం లాంటివి గుర్తించామని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

**15వ తేదీన పిఎం జన్ మన్ కార్యక్రమం విజయవంతం చేయండి :**

ఈ నెల 15 వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిఎం జన్ మన్ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని, ఆ కార్యక్రమం అరకు మండలం కొత్త భల్లుగూడలో ఏర్పాటు చేసామని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పివిటిజి లను అభివృద్ధి చేయటానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి పివిటిజి లబ్ధిదారులతో వర్చువల్ విధానంలో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. పివిటిజిల అభివృద్ధికి చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



**17, 18 తేదీలలో సామాజిక సమత సంకల్పం:**

ఈ నెల 19 వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదానం లో 125 అడుగుల డా. అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవంలో భాగంగా 17,18 తేదీలలో సామాజిక సమత సంకల్పం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు అందులో భాగంగా 18 వ తేదీన అన్ని సచివాలయాల ఫరిదిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించాలన్నారు, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేయటంతో పాటు, పాటశాల విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, ఉద్యోగులతో అంబేద్కర్ కూడలి నుండి ఐటిడిఎ వరకు ర్యాలి నిర్వహిస్తామన్నారు. కలక్టరేట్ లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిల్స్ పంపిణీ:

దివ్యాంగులైన ఐదుగురుకి ఐటిడిఎ ఆవరణలో వికలాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ట్రై సైకిల్స్ పంపిణీ చేసారు. అదేవిధంగా ఒకరికి వినికిడి పరికరాలను పంపిణీ చేసారు. ఈ స్పందన కార్యక్రమంలో , సంయుక్త కలెక్టర్ కే. కార్తిక్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వివి రమణ, జిల్లా అధికారులు, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.

**స్పందనలో అందిన కొన్ని ముఖ్యమైన ఫిర్యాదులు:**

1. జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయతి పాలకొండ గ్రామానికి చెందిన పివిటిజి ఐన పి. చిరంజీవి ఇంటి మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు.
2. పాడేరు మండలం కాడెలి పంచాయతి, గురుపల్లి గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని, ఆ గ్రామానికి చెందినా కే. పద్మ కుమారి, కే. విమల దరఖాస్తు సమర్పించారు.
3. జి.మాడుగుల మండలం పాలమామిడి పంచాయతి కొంతులం గ్రామానికి చెందిన పాలికి రాట్నాలమ్మ రైతు భారోష మంజూరుకు దరఖాస్తు సమర్పించారు.
4. చింతపల్లి మండలం, బలపం పంచాయతి, గుంజి వీధికి చెందిన జి. శాంతి, జి. ఆదినారయణ రావు లు వారి గ్రామానికి సిసి రోడ్డు, పాటశాల , అంగన్వాడి భవనాలు మంజూరు చేయాలని కోరారు.
5. హుకుంపేట మండలం అడ్డుమండ %--% దిగువ మొదాపుట్టు వంతెన వర్షానికి కొట్టుకుపోయినందున మరమ్మత్తులు చేపట్టాలని ఆ గ్రామ సపంచ్ గుమ్మ శ్యామల రావు విన్నవించారు.
6. ముంచంగుపుట్టు మండలం, బంగారు మెట్ట సర్పంచ్ దరఖాస్తు చేస్తూ మాలగుమ్మి నుండి బాసిపుట్టు వరకు తారు రోడ్డు నిర్మించాలని కోరారు. 7. ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు, బోడి పుట్టు, ముక్క పుట్టు, బోడ్డాపుట్టు,గ్రామాలకు అదనపు విధ్యుత్ సౌకర్యం కల్పించాలని, జనం తిరుపతి రావు దరఖాస్తు చేసారు.

## అరకులో జరిగే రా కదలిరా సభ విజయవంతం చేయాలి

### పాడేరులో జిల్లా ఆసుపత్రి నిర్మించింది తేదేపా ప్రభుత్వమే

### తెదేపా అరకు పార్లమెంట్ పాడేరు నియోజకవర్గంలో ఇంఛార్జీలు శ్రావణ్ కుమార్,గిడ్డి ఈశ్వరి



**పాడేరు,జనవరి 12:మేజర్ న్యూస్ :**వైసీపీ ప్రభుత్వంలో గిరిజన ప్రాంతమంతా అభివృద్ధికి నోచుకోలేదని అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.ఈనెల 20వ తేదీన అరకులోయలో జరిగే రా కదలిరా సభకు జన సమీకరణ సమావేశం పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం కుమ్మరిపుట్టు గ్రామం వద్ద నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకులో జరిగే రా కదలిరా సభ విజయవంతం చేయాలని,ఆనాడు తెదేపా ప్రభుత్వంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. నేడు అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యం మన్నారు.పాడేరులో జిల్లా ఆసుపత్రి నిర్మించింది తేదేపా ప్రభుత్వమేనాని, ఆ జిల్లా ఆస్పత్రిలో నేడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వంలో ఆసుపత్రిలో మందులు లేకపోవడం చాలా దురదృష్టకారమన్నారు. ఆసుపత్రుల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం ఈ వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడబడితే అక్కడ మరణాలు జరుగుతున్న పరిస్థితి నేడు నెలకొని ఉన్నాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని గెలిపించి మన ప్రాంతాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనన్నారు. అనంతరం అరకు పార్లమెంట్ ఇంచార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ కి దుస్వాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పులపర్తి గోవింద రావు రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర సిటీ సెల్ అధికార ప్రతినిధి కొట్టగులి రమేష్ నాయుడు రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్ అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు లక్కోజి భూషణ్ చింతాపల్లి కొయ్యూరు జికె వీధి పాడేరు మండల అధ్యక్షులు పూర్ణచంద్రరావు సత్యనారాయణ రమేష్ పెద్దనాయుడు దొరబాబు బుక్క జగదీష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**పరవాడ జనవరి 12 మేజర్ న్యూస్:**పచ్చనితోరణాల ముంగిట రంగు రంగుల ముగ్గుల మధ్య స్నేహితులతో , ఆటలు పాటలతో మనస్సు పులకించేవిధంగా సంప్రదాయవస్త్రధారణతో రకరకాల వేషధారణలల సంస్కృతి గ్లోబల్ చిన్నారులు భోగి, సంక్రాతి, కనుమ, పండగలను వరుస క్రమంలో ఉల్లాసంగా జరుపుకొన్నారు.ఈ పండగ విశిష్టతనుపాఠశాల ప్రిన్సిపాల్ సీతాలక్ష్మిచెపుతూ పశు పక్షదులుతో రైతులు ఆనందం తో చేసుకోను పండగ"సంక్రాతి"అని ఇలాంటి పర్వదినంన ఆ రైతు కష్టం కు మనం ఇచ్చే బహుమతి సరదాల పేరిట మనం తినే ఆహారం ను వృర్థం చేయకూడదు అని హితావుపలికారు.చిన్నారుల తలపై రేగుపండ్లు పోసి దీవించారు.ఈ కార్యక్రమం ను నిర్వహన లో ముఖ్య భూమిక తీసుకొన్న ఉపాధ్యాయనిలు జ్యోతిర్మయిపూజిత, వినీలా, రేఖ, లీలా,లకు పాఠశాల సీఈఓ కె. నిశాంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి అభినందనలు తెలిపారు

# క్రీడల మౌలిక వసతులు కల్పనకు కృషి

### -జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి.

**అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజర్ న్యూస్:** జిల్లాలో క్రీడల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల బాలికలు, యువతీ యువకులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్, పవర్ లిఫ్టర్ కుసుమ, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజులవాణి, డీఈవో వెంకటలక్ష్మమ్మ, డిపిఒ ఆర్



శిరీష రాణి, ఏపీఐఐసీ జెడ్.ఎం త్రినాధ్, పి.ఆర్. ఏఈ వీరు నాయుడు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డి ఎస్ డి ఓ ఎల్ వి రమణ, జెడ్ పి ఏఓ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతం.

### - జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

**అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజర్ న్యూస్:** జిల్లాలో కార్మికులు, నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కోఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులను ఉపయోగించుకుంటున్న అన్ని శాఖల వారి నుండి కార్మిక సెస్ వసూలు చేయాలన్నారు. అదేవిధంగా నిర్మాణాలకు సంబంధించి పని ప్రారంభించక ముందే సెస్ కట్టించుకోవాలన్నారు. భవనాలు కట్టడాల నిర్మాణాలను ముందుగానే రిజిస్టర్ చేయించాలన్నారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఏమైనా బిల్లులు పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వసంతరావు, సోషల్ సెక్యూరిటీ అధికారికి పి. సుజాత, గృహ నిర్మాణ శాఖ ఎస్ డి సి కే. రమాదేవి, డ్వామా పిడి ఈ సందీప్, జీవీఎంసీ జెడ్.సి. వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పరిశ్రమల శాఖ ఏడి తదితరులు పాల్గొన్నారు.

## కసింకోట బీసీ హాస్టల్ అభివృద్ధికి రూ.15 లక్షలు సిఎస్ఆర్ నిధులు



**అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజర్ న్యూస్:** కసింకోట బీసీ సంక్షేమ బాలుర వసతి గృహంలో గదులు, బాత్రూములు, స్టడీ రూమ్ మరమ్మతులు, పెయింటింగ్ జారీ పౌర సంబంధాల అధికారి అనకాపల్లి నిమిత్తం చెట్టినాడు సిమెంట్ కార్పొరేషన్ తమ వంతు సామాజిక బాధ్యతగా సి ఎస్ ఆర్ నిధుల నుండి రూ. 15 లక్షలు మంజూరు చేసింది. సంస్థకు చెందిన ఏజీఎం(హెచ్ ఆర్) నరసింహారాజు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టికి చెక్కును శుక్రవారం అందజేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెట్టినాడ్ వారు సిఎస్సార్ నిధులను సమకూర్చినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే.రాజేశ్వరి, కంపెనీ ప్రతినిధులు ధనంజయ్, కృపానందం పాల్గొన్నారు.

## రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ

నక్కపల్లి: నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం ఆలయంలో నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం గోదాదేవి అమ్మవారిని పుష్ప తోటలోనికి తీసుకుని వెళ్లి అక్కడ విశేష అర్చనలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి ధనుర్మాస వ్రతంలో భాగంగా తిరుప్పావై లోని కరవైగళ్ పిన్ శెన్రు కానం శేర్ న్దున్ఫోమ్ 28వ పాలసీమతో ప్రత్యేక నీరాజనములు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకు ప్రసాదు వినియోగము నిర్వహించారు. తరువాత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజ వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అదిష్ఠింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పిసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాలచార్యులు దేవస్థానం ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

### శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత.

### -జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.

అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజేన్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట, బల్లాటలు నిర్వహిస్తే ఆ నిర్వహుకుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, జూదం, బల్లాటలు, బెట్టింగ్ వాటిలో డబ్బు పణంగా పెట్టి జూదం ఆడుతున్న వారు సులభంగా డబ్బు సంపాదించవచ్చనే దురాశతో పందాలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యే అవకాశమే కాకుండా శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుందన్నారు . కనుక జిల్లాలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండోవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, బల్లాటలు నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా, అశ్లీల నృత్యాలు ప్రదర్శించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి నేరాలకు పాల్పడటానికి వెనుకాడట్లేదన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుట కొరకు అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి లేదా డయల్ 100, 112 నంబర్ లకి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసు లకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించ గలుగుతామని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్రాంతి పండగను ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నామని, ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫిబ్రవరి 29 లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

### - జిల్లా ఖజానా అధికారి వి.లక్ష్మీ సుభాషిణి



**అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజర్ న్యూస్:** జిల్లాలో గల ఉప ఖజానాల పరిధిలోనున్న రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జీవన ధ్రువీకరణ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్స్) ఫిబ్రవరి 29 వరకు స్వీకరిస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో చెప్పారు. జీవన, నాన్-ఎంప్లాయ్మెంట్ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ పించను దారులు, జీవన ధ్రువీకరణ, నాన్- ఎంప్లాయిమెంట్ లతోపాటు నాన్- రీమ్యారేజ్ ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేయాలన్నారు. ధ్రువీకరణ పత్రాలు ఉపఖజానాలు, మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాలు, పోస్ట్ ల ద్వారా అందజేయవలసిందిగా కోరారు. సకాలంలో అందజేయ నట్లయితే ఏప్రిల్ నెల పించను నిలిపివేయబడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు.

## బీసీలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ

### బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తాం.

### బీసీ సబ్ ప్లాన్ నిధులను బీసీల అభివృద్ధికే వినియోగిస్తాం.

### స్థానిక సంస్థలలో జగన్ రెడ్డి రద్దు చేసిన 10శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తాం.- మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ.



**అనకాపల్లి రూరల్, జనవరి 12, మేజర్ న్యూస్:** దేశ చరిత్రలో బీసీలకు స్థానిక సంస్థలలో 34శాతం రిజ్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుంది అని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు అన్నారు. మండలంలోని తుమ్మపాలలో శుక్రవారం అనకాపల్లి మండల జయహో బీసీ కార్యక్రమం టీడీపీ, జనసేన పార్టీలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా ఆంధ్ర రాష్ట్రంలోనే బీసీలపై దాడులు జరుగుతున్నాయని అందుకే బీసీల రక్షణ కోసం ప్రత్యేక బీసీ చట్టం తీసుకువస్తాం అని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే బీసీలకు 16800 రాజ్యాంగ పదవులను దూరం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలోని బీసీలను మానసికంగా దెబ్బతీసేందుకు, కక్షతో 26వేలకు పైగా అక్రమ కేసులు బీసీలపై పెట్టారని ఆరోపించారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే స్థానిక సంస్థలలో జగన్ రెడ్డి రద్దు చేసిన 10శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తాం అని హామి ఇచ్చారు. 76వేల కోట్ల రూపాయల బీసీ సబ్ ప్లాన్ నిధులను వైకాపా ప్రభుత్వం పక్కదారి పట్టించారని ఆరోపించారు. ఎన్టీఆర్ బీసీల అభ్యున్నతి కోసమే టీడీపీని స్థాపించారు అని అన్నారు. నేడు జగన్ రెడ్డి 63 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా బీసీలను మోసం చేశాడని ఆరోపించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు ఇచ్చినా హామీలను 6నెలల్లోగా అమలు చేస్తాం అని అన్నారు. బీసీలు ఎప్పుడు టీడీపీ అండగా నిలిచారని, బీసీలకు పుట్టినిల్లు టీడీపీ అనీ అన్నారు. కుర్చీలు, నిధులు లేని బీసీ కార్పొరేషన్లు ఎందుకని ప్రశ్నించారు. టీడీపి టీటీడీ చైర్మన్ గా బీసీలకు ఇస్తే జగన్ రెడ్డి మాత్రం రెడ్డిలకే ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, కొణతాల శ్రీనివాసరావు, కర్రి బాబీ, గుర్రం నూకరాజు, సత్యనారాయణ, నంబారు శ్రీనివాసరావు, తలారి కాశీ నాయుడు, బత్తుల లక్ష్మీ, కరణం శ్రీనివాసరావు, బీసీ నాయకులు, టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైసీపీ పెట్టిన దిశా చట్టం ఎక్కడ

### చిన్నపిల్లని అత్యాచారం చేసి హత్య చేస్తే మహిళా కమిషన్ పట్టించుకోకపోవడం దురదృష్టం

### బాలికపై అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### బాధిత కుటుంబంతో గిడ్డి ఈశ్వరి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

**పాడేరు:జనవరి 12:మేజర్ న్యూస్ :**అభం శుభం తెలియని 12 సంవత్సరాల పాపను ఇద్దరు యువకులు అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం పెట్టి దిశా చట్టం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి నేడు నెలకొందని, గూడెం కొత్త వీధి మండలం చెరుకుంపకల్ గ్రామంలో ఓ చిన్నపిల్లల్ని ఇద్దరి యువకులు అత్యాచారం చేసి హత్య చేస్తే మహిళా కమిషన్ ఎక్కడుందని ప్రశ్నించారు. ఇదేనా ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న నీచమైన పని అని అన్నారు ప్రభుత్వం తరఫున ఆ కుటుంబానికి నష్టపరిహారం అందించాలని ఆ కుటుంబానికి అండగా ప్రభుత్వం నిలబడాలని అన్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రజా ప్రతినిధులే కనీసం అండగా నిల్వకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు అన్ని విషయాలు కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని కలెక్టర్ సుమిత్ కుమార్ సనుకూలంగా స్పందించారని ప్రభుత్వం





తరపున రాయితీ వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని దోషులను కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు మరెక్కడ జరక్కుండా పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగబ్బాడ సింహాచలం రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి కొట్టగుళి రమేష్ నాయుడు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్, జీకే వీధి మండల అధ్యక్షులు ముక్కల రమేష్, పాండు రాజు కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలకు మార్కెట్లో మంచి గిరాకి

**పాడేరు, డిసెంబర్ 07:మేజర్ న్యూస్ :**మిరియాల పంటకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, ఇటువంటి సమయంలో రైతులు ఆచి తూచి మంచి ధరకు అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మిరియాల రైతులకు విజ్ఞప్తి చేసారు. మిరియాల రైతులు వారి దగ్గరున్న మిరియాలను శుబ్ర పరచి శిద్ధం చేసుకోవాలని తద్వారా మంచి ధర లభిస్తుందని, కిలో రూ.500 కు తగ్గకుండా అమ్మాలని సూచించారు. గత ఏడాది కూడా రూ. 500 లకు తక్కువ లేకుండా అమ్మిన విషయాన్ని గుర్తు చేసారు. మధ్య దళారీలను నమ్మకుండా నేరుగా వర్తకులకు అమ్మడం ద్వారా ఎక్కువ లబ్ది పొందవచ్చని వివరించారు. అదేవిధంగా



ఐటిడిఎ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని, ఐటిడిఎ కిలో రూ. 500లకు తక్కువ కాకుండా మేక్స్ సొసైటి ద్వారా కొనుగోలు చేస్తుందని, అందుకు తగిన పరిహారం కూడా ఒక్క వారం రోజులలోనే చెల్లించటం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ ఏడాది నాన్యవంతమైన మిరియాలు అందించటానికి జిల్లా యంత్రాంగం, ఐటిడిఎ కృత నిశ్చయంతో ఉన్నందున రైతులు మిరియాలను శుభ్రపరుచుకుని కిలో రూ. 500 లకు తక్కువ కాకుండా అమ్మాలని సూచించారు. ఐటిడిఎ ఈ ఏడాది వంద మెట్రిక్ టన్నుల మిరియాలు సేకరణ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ వివరించారు.

## ఘర్షణ నేపథ్యంలో వ్యక్తి మృతి పలువురికి తీవ్ర గాయాలు



పాయకరావుపేట, జనవరి 12, మేజర్‌న్యూస్: పాయకరావుపేట మండలం పెద రామభద్రపురం గ్రామంలో గురువారం రాత్రి జరిగిన ఘర్షణలో గంపల నూకరాజు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం సీలి నూకరాజు అను వ్యక్తి ఆ గ్రామ సెంటర్లో ఉన్న అంబేద్కర్,బాబు జగ్జీవన్ విగ్రహాలు వద్ద గట్టుమీద చెప్పులతో ఎక్కగా అక్కడే ఉన్న గంపల నూకరాజు చెప్పులతో ఎక్కకూడదని చెప్పగా,సీలి నూకరాజు చేతులతో గంపల నూకరాజును నెట్టగా వారి ఇరువురి మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిపారు.జరిగిన విషయాన్ని మనసులో పెట్టుకున్న సీలి నూకరాజు మరో వ్యక్తి సూరిబాబు తో కలిసి విగ్రహం వద్ద ఉండవద్దని చెప్పడానికి మీరు ఎవరని గంపల నూకరాజు కుమారుడికి వార్నింగ్ ఇచ్చినట్టు తెలిపారు.మరలా రాత్రి 8 గంటల ప్రాంతంలో సీలి నూకరాజు మరియు పాయకరావుపేట నుంచి కొంతమంది పథకం ప్రకారం చంపాలని కుట్ర పన్ని ఇంట్లో ఉన్న గంపల నూకరాజును బయటకు లాగి కర్రలు,ఇనప రాడ్లతో దాడి చేయగా నేల మీద పడిపోయినట్లు తెలిపారు.సంఘటన స్థలం వద్ద చుట్టుపక్కల ఉన్నవారు వచ్చి దాడి చేస్తున్న వారిని ఆపడానికి ప్రయత్నించగా వారి పై కూడా కర్రలు,రాడ్లతో దాడి చేయగా పలువురికి తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.గాయపడిన గంపల నూకరాజును చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవకరించారు.సంఘటన పై మృతుని సోదరుడు గంపల సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాయకరావుపేట సీ.ఐ అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

